మహా సిటీ
# నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's
మార్చి, 2025 సంపుటి 14 , సంచిక 10
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL LANDMARK
The Great Upgrade

ASBL LANDMARK
The Great Upgrade

ASBL
LANDMARK
The Great Upgrade

Kukatpally, Y Junction




~~8.5% Interest on Home Loan~~
Enjoy **0%** monthly interest on your Home Loan!
*Only for the first 100 buyers

Scan this QR to enjoy **the great upgrade**!


ASBL LANDMARK
THE GREAT UPGRADE
6.6 Sprawling Acres
G+19 & 20 Floors
3, 3.5, 4 BHKs
CLUBHOUSE to House is your NEW and improved LIFESTYLE
Designed to give you more amenities per flat, with 35+ Amenities to cater to your every want. Including - Temple and Cultural Workshop, Party Halls and a Panchatantra Kids play area and many more...
ZERO BURDEN OFFER!
Where we reimburse your monthly Home Loan interest!
₹ 2.4 Cr ONWARDS
Scan this QR to enjoy the great upgrade!
*T&C Apply
asbl.in/landmark
080 452 48944
TG RERA: P02200008770
Building Permit No: 2527/GHMC/KPL/2024-BP
A project by Kleitos Ventures Pvt Ltd (A subsidiary of Ashoka Builders India Pvt Ltd)

మహా సిటీ
# నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's
మార్చి, 2025 సంపుటి 14 , సంచిక 10
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc



గిర్ అడవుల్లో ప్రధాని నరేంద్ర మోదీ 4వ పేజీలో...



ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఇది... మహిళాశక్తి సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 7వ పేజీలో...



డెట్రాయిట్‌లో 2025 తానా మహాసభలు 13వ పేజీలో...



చరిత్ర సృష్టించిన టీమిండియా.. 6వ పేజీలో...



జూలై 4,5,6 తేదీల్లో నాట్స్ 8వ అమెరికా తెలుగు సంబరాలు 10వ పేజీలో...



# గిర్ అడవుల్లో ప్రధాని నరేంద్ర మోదీ

ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఇటీవల జునాగఢ్ జిల్లాలోని గిర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు.

రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని కూడా ఆయన సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. గిర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు.

కొన్నేళ్లుగా ఇక్కడ చేస్తున్న సమష్టి కృషి వల్ల ఆసియా సింహాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. సింహాల ఆవాసాలను కాపాడడంలో గిరిజన సంఘాలు, స్థానిక మహిళల పాత్ర ప్రశంసనీయం' అని మోదీ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. గత పదేళ్లలో పులులు, చిరుతలు, ఖడ్గమృగాల సంఖ్య కూడా పెరిగిందని అన్నారు. వన్యప్రాణులను మనం ఎంతగానో ప్రేమిస్తున్నామని, జంతువులకు సుస్థిర ఆవాసాలను నిర్మించడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

దట్టమైన అడవి గుండా.. లయన్ సఫారి రైడ్ ఎంతో థ్రిల్లింగ్‌గా అనిపించిందని ప్రధాని మోదీ తెలిపారు. సింహాలు ఎంతో స్వేచ్ఛగా తిరగడం చూసి ఆనందం వేసిందని తెలిపారు. సింహాలతో పాటు గిర్ అడవుల్లో ఉన్న కొన్ని చెట్లు, మొక్కలను కూడా మోదీ పరిశీలించారు. వాటి ఫొటోలు తీసుకున్నారు.

గిర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ప్రధాన కార్యాలయమైన సాసన్ గిర్‌లో జరిగిన జాతీయ వన్యప్రాణి బోర్డు సమావేశానికి ప్రధాని హాజరయ్యారు. కాగా.. ఆసియా సింహాల పరిరక్షణకు ఉద్దేశించిన లయన్ ప్రాజెక్టు కోసం రూ.2,900 కోట్లకు ఆమోదం లభించిందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.



# ప్రధాని మోదీకి అరుదైన గౌరవం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి అరుదైన గౌరవం లభించింది. మోదీకి బార్బడోస్ దేశం ప్రతిష్ఠాత్మకమైన ఆనరరీ ఆర్డర్ ఆఫ్ ఫ్రీడం ఆఫ్ బార్బడోస్ పురస్కారాన్ని ప్రదానం చేసింది. కొవిడ్ మహమ్మారి సమయంలో మోదీ సమర్థ నాయకత్వం, విలువైన సహాయాన్ని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసింది. బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మోదీ తరపున విదేశాంగ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును గతేడాది నవంబర్ 20న గయానాలోని జార్జ్‌టౌన్‌లో జరిగిన 2వ ఇండియా-కారికామ్ సమ్మిట్ లీడర్స్ సమ్మిట్ సందర్భంగా ప్రధాని మోదీతో జరిగిన సమావేశంలో బార్బడోస్ ప్రధాని మియా అమోర్ మోట్లీ ప్రకటించినట్లు పేర్కొంది.





# ప్రధాని మోదీ రెండు రోజుల మారిషస్ పర్యటన

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్చి 11-12 తేదీల్లో మారిషస్ లో పర్యటించనున్నారు మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులం ఆహ్వానం మేరకు ఆ దేశానికి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం(మార్చి 12) పోర్ట్ లూయిస్‌లో జరిగే ఆ దేశ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరవుతారు. ఈ క్రమంలోనే రెండు దేశాల ప్రధానుల మధ్య పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. రెండు దేశాల స్నేహ సంబంధాలను మరింతగా పెంచేలా ఈ సమావేశం సాగనుందని తెలుస్తోంది.

భారత్, మారిషస్ చరిత్ర, సంస్కృతిక, భాష, హిందూ మహాసముద్రం చుట్టూ సాగే లోతైన బంధాన్ని 90వ దశకం నుంచి పంచుకుంటున్నాయి. ఇక ప్రజాప్రతినిధిగా లేని సమయంలోనే నరేంద్ర మోదీ.. మారిషస్‌తో సత్సంబంధాలను ఏర్పర్చుకున్నారు. 1998లో ఆయన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో మారిషస్‌లో పర్యటించారు. ఇక ఇప్పుడు మళ్లీ ప్రధానమంత్రిగా వెళ్లనున్నారు. ఆనాడు మారిషస్‌తో తనకున్న స్నేహబంధాన్ని మోదీ పంచుకోవడమే కాదు.. ఆ దేశాన్ని 'మినీ ఇండియా' అంటూ సంబోధించారు.


SUMADHURA
PALAIS ROYALE
SUMADHURA®
BUILDING PERMIT
No. BPO/72/2023
(TSIIC - PUPPALAGUDA)
TG RERA REGISTRATION
No. P024000008107
Website: https://rera.telagana.gov.in
100% bespoke homes for the 1% who create legacies
Floating Branded Clubhouse
100% Green Landscape
Pinnacle of Contemporary Elegance
7.35 Acres | 4 & 5 BHK Residences | 3,800 - 6,610 sqft. | 523 Luxurious Apartments
Scan for location
Financial District, Hyderabad 7901 170 005
www.sumadhurapalaisroyale.com
Disclaimers: All information, images and visuals shown are only architect's impression. T&C Apply
MEMBER
NAREDCO
CREDAI
HYDERABAD

## మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:14 March : 2025 Issue:10



Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# చరిత్ర సృష్టించిన టీమిండియా..
# ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకున్న రోహిత్ టీమ్



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 విజేతగా భారత జట్టు అవతరించింది. దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించిన టీమిండియా.. 12 ఏళ్ల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను తిరిగి ముద్దాడింది. ఈ విజయంతో 25 ఏళ్ల కిందట కివీస్ చేతిలో ఎదురైన పరాభావానికి భారత జట్టు బదులు తీర్చుకుంది. టోర్నీ ఆసాంతం ఆల్‌రౌండ్ ప్రదర్శనతో సత్తా చాటిన రోహిత్ సేన.. ఫైనల్లోనూ అదే జోరును కనబరిచి పుష్కరకాలం తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీని తిరిగి భారత్‌కు తీసుకొచ్చింది. భారత్ చివరగా 2013లో ధోని సారథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకోగా.. మళ్లీ రోహిత్ శర్మ నాయకత్వంలో తిరిగి సాధ్యమైంది.

ఈ మెగా టోర్నీలో అద్వితీయమైన ప్రదర్శన కనబరిచిన రోహిత్ సేన.. మరోసారి 140 కోట్లమంది భారతీయులను సగర్వంగా తలెత్తుకునేలా చేసింది. ఈ విజయంలో జట్టులోని ప్రతీ ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించారు. తొలుత బౌలర్లు అదరగొట్టగా.. అనంతరం బ్యాటర్లు తమ పని తాము చేసుకుపోయారు. కివీస్ నిర్దేశించిన 252 పరుగుల లక్ష్యాన్ని భారత్ 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి చేధించింది. లక్ష్య చేధనలో కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. తొలి ఓవర్ నుంచే కివీస్ బౌలర్లను హిట్‌మ్యాన్ టార్గెట్ చేశాడు. పవర్ ప్లేలో బౌండరీల వర్షం కురిపించాడు. 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 76 పరుగులు చేశాడు. అయితే సెంచరీ చేరువలో ఓ భారీ షాట్‌కు ప్రయత్నించి స్టంపౌట్ రూపంలో పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత మిడిలార్డర్‌లో శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ మరోసారి వెన్నముకగా నిలిచారు. శ్రేయస్ అయ్యర్ (62 బంతుల్లో 48, 2 ఫోర్లు, 2 సిక్సర్లు), కేఎల్ రాహుల్ (33 బంతుల్లో 34 నాటౌట్, 1 ఫోర్, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 7 వికెట్లకు 251 పరుగులు చేసింది. కివీస్ బ్యాటర్లలో డారిల్ మిచెల్(101 బంతుల్లో 3 ఫోర్లతో 63), మైఖేల్ బ్రేస్‌వెల్(40 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ తలా రెండు వికెట్లు సాధించగా.. మహ్మద్ షమీ, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు.



కాగాభారత్‌కు ఇది మూడో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్. ఈ క్రమంలో టీమిండియా ఓ ప్రపంచరికార్డును తమ పేరిట లిఖించుకుంది. మూడు ఛాంపియన్స్ ట్రోఫీ టైటిళ్లను గెలుచుకున్న మొదటి జట్టుగా భారత్ చరిత్ర సృష్టించింది. 2002లో శ్రీలంకతో కలిసి సంయుక్తంగా ట్రోఫీని గెలుచుకున్న టీమిండియా.. ఆ తర్వాత 2013, 2025లో ఈ మెగా టోర్నీ టైటిల్‌ను తమ ఖాతాలో వేసుకుంది. ఇప్పటివరకు ఈ రికార్డు ఆస్ట్రేలియా, భారత్ పేరిట సంయుక్తంగా ఉండేది. కానీ ఈ విజయంతో ఆసీస్‌ను మెన్ బ్లూ అధిగమించింది. అదేవిధంగా వరుసగా రెండు ఐసీసీ టోర్నీల్లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఛాంపియన్స్‌గా నిలిచిన తొలి జట్టుగా భారత్ నిలిచింది. టీ20 ప్రపంచకప్-2024లో ఆజేయంగా విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టు.. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా ఒక్క మ్యాచ్‌లో కూడా టీమిండియా ఓడిపోలేదు.

ఛాంపియన్స్ ట్రోఫీ విన్నర్‌గా నిలిచిన టీమిండియాకు 2.4 మిలియన్ డాలర్లు ( భారత కరెన్సీలో దాదాపు రూ. రూ.19.5 కోట్లు) అందుకుంది. అదే విధంగా రన్నరప్‌గా నిలిచిన కివీస్‌కు 1.12 మిలియన్ డాలర్ల (రూ.9.72కోట్లు) ప్రైజ్‌మనీ దక్కింది. సెమీఫైనల్‌లో ఓటిమిపాలైన దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లకు 560,000 డాలర్లు (రూ.4.86కోట్లు) లభించాయి. ఐదో, ఆరో స్థానాల్లో నిలిచిన జట్లు 350,000 డాలర్లు(రూ. 3 కోట్లు పైగా).. ఏడవ, ఎనిమిదవ స్థానంలో ఉన్న జట్లు 140,000 డాలర్లు(రూ. సుమారు 1.2 కోట్లు) దక్కించుకున్నాయి. గ్రూపు స్టేజిలో విజయం సాధించిన జట్టుకు 34,000 డాలర్లు (సుమారు రూ. 33 లక్షలు) అందనుంది. ఈ మెగా టోర్నీలో పాల్గొన్నందకు ప్రతీ జట్టుకు 125,000 డాలర్లు(రూ.కోటి) ఐసీసీ అందజేయనుంది. అంటే ఈ మెత్తాన భారత్‌కు రూ. 21 కోట్లపైనే అందింది.






# ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఇది...

# మహిళాశక్తి సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చగల శక్తి మహిళలకు ఉందని.. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తే ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్ర బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో పదేళ్లు చంద్రగ్రహణంతో మహిళలు చీకటిలోకి నెట్టబడ్డారు. వారు కనీసం మండల కేంద్రంలోని సమాఖ్య కార్యాలయానికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. పదేళ్ల పాటు మహిళాభివృద్ధి జాడలేదు. ఇందిరమ్మ ప్రజాప్రభుత్వంతో మహిళలు మళ్లీ వెలుగులోకి వచ్చారు. రాష్ట్ర రాజధాని నగరానికి వచ్చి ఆత్మగౌరవాన్ని చాటే పరిస్థితికి వచ్చారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు వడ్డీలేకుండా రుణాలు ఇవ్వడం మొదలు వివిధ ఆర్థిక పురోగతి కార్యక్రమాలతో సరికొత్త ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకు సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లోని విద్యార్థుల కోసం 1.30 కోట్ల యూనిఫారాలు కుట్టే బాధ్యతను మహిళలు విజయవంతం చేశారు. మహిళా సంఘాల ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయి మార్కెటింగ్ కోసం హైటెక్ సిటీలో మహిళా బజార్ ఏర్పాటు చేశాం. సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు రూ.25 కోట్లతో మహిళా శక్తి భవనాలు నిర్మిస్తున్నాం. అదానీ, అంబానీలే కాదు.. తెలంగాణ మహిళలు విద్యుత్ వ్యాపారాన్ని చేయగలరనే ధీమాతో వారికి వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయిస్తున్నాం. వారిని పారిశ్రామికవేత్తలను చేస్తున్నాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా.. ఆర్టీసీకి బస్సులు అద్దెకు ఇచ్చే స్థాయికి తీసుకెళ్తున్నాం.

వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను వారి ద్వారా ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా ఎంఓయూ కుదిర్చాం. రాబోయే రోజుల్లో ప్రతీ మండలంలో మహిళలకు రైస్ మిల్లులు, గోడౌన్స్ నిర్మించే బాధ్యత తీసుకుంటాం. మిల్లుల్లో ధాన్యాన్ని బొక్కుతున్న పందికొక్కులకు, దొంగలకు బుద్ధి చెబుతాం. ప్రభుత్వమే మహిళలకు స్థలం ఇస్తుంది, రుణాలు ఇస్తుంది, గోడౌన్స్ నిర్మించండి, వ్యాపారవేత్తలుగా మారండి. మీకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుంది. కార్పొరేట్ కంపెనీలతో పోటీపడేలా మహిళలు వ్యాపారాల్లో ముందుకెళ్లాలి.

రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాల్లో (ఎస్‌హెచ్‌జీల్లో) 65 లక్షల మంది ఉన్నారు. మేం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ఎస్‌హెచ్‌జీలలో చేరే నిబంధనలు సడలించాలని నిర్ణయించాం. ప్రస్తుతం 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య మహిళలు మాత్రమే సభ్యులుగా ఉన్నారు. ఇకపై 15 ఏళ్ల నుంచి 65 ఏళ్ల మహిళలందరికీ అవకాశం కల్పించేలా నిబంధనలు తెస్తాం.."అని సీఎం రేవంత్ తెలిపారు.

రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేకుండా రూ.21వేల కోట్ల రుణాలు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్ల పాటు




మహిళా సంఘాలకు పైసా సాయం చేయని గత ప్రభుత్వ నేతలు.. ఈరోజు ఎస్‌హెచ్‌జీలకు వడ్డీలేని రుణాలంటే వెకిలిగా నవ్వుతున్నారని మండిపడ్డారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సరికొత్త కార్యక్రమాలను తీసుకువస్తోందన్నారు. రాష్ట్రంలో మహిళలు తలెత్తుకుని మహాలక్ష్మిలా గౌరవంగా బతకాలన్నదే ప్రజాప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఉన్న హరీశ్‌రావు బడితె మాదిరి పెరిగారే తప్ప మహిళలకు కనీసం రుణాలు ఇప్పించలేకపోయారని విమర్శించారు. ప్రజా



ప్రభుత్వం ప్రతి రూపాయి పోగేసి ప్రజల సంపద పెరిగేందుకు కృషి చేస్తోందని.. దాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు పిచ్చిమాటలు మాట్లాడుతున్నాయని మండిపడ్డారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి కింద ప్రజాప్రభుత్వం 20 రకాల అద్భుత కార్యక్రమాలను అమల్లోకి తీసుకురావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.

కేసీఆర్ తొలి ఐదేండ్ల పాలనలో మంత్రివర్గంలో మహిళలను తీసుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్న కొండా సురేఖ, సీతక్క మహిళల తరపున నిలబడి కొట్లాడుతున్నారని, మహిళల పక్షాన మాట్లాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో మంత్రులుగా సురేఖ, సీతక్క ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మేయర్, కార్పొరేషన్ల చైర్‌పర్సన్లు, సర్పంచ్, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలుగా ఆడబిడ్డలు ఉన్నారు. నైపుణ్యం పెంచుకుంటే భవిష్యత్ చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం ఇస్తాం. రాబోయే ఎన్నికల్లో 33 శాతం మహిళలు ఎమ్మెల్యేలు, ఎంపీలు కాబోతున్నారు. వారిని గెలిపించే బాధ్యత నాది.. నాయకత్వ లక్షణాలు పెంచుకోండి" అని పిలుపునిచ్చారు.

**మహిళా శక్తి పాలసీ ఆవిష్కరణ**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో సీఎం రేవంత్ రెడ్డి 'మహిళా శక్తి మిషన్ 2025' పాలసీని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా రూ.22,793 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కుతో పాటు బీమా, ప్రమాద బీమా పథకాలకు సంబంధించిన రూ.44.80 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. పాలసీని సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క , సురేఖ, పొన్నం, పొంగులేటి చేతుల మీదుగా ఆవిష్కరించారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ ప్లాంట్స్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. సభకు ముందు సీఎం రేవంత్? వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలోని స్టాల్స్‌ను పరిశీలించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఉత్పత్తి చేస్తున్న వస్తువులు, వాటి మార్కెటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల ఆర్టీసీ అద్దె బస్సులను ప్రారంభించా రు. మహిళా పెట్రోల్ బంకుల నమూనా పరిశీలించారు. తెలంగాణ ఉద్యమకారిణి, మహిళా జర్నలిస్టు జలజ, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల రచించిన పాటల ను సీఎం ఆవిష్కరించారు. పాటల రచయిత చరణ్ అర్జున్, గాయని మధుప్రియ తదితరులను సన్మానించారు. కాగా, సభకు మహిళలు భారీగా తరలివచ్చారు. జీహెచ్ఎంసీ పరిధిలోని మహిళా సమాఖ్య సభ్యులు చాలామంది సభకు సకాలంలో చేరుకోలేకపోయారు. వారిని సకాలంలో తీసుకురాలేకపోవడంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మోదీ నాయకత్వంలో దేశం ముందడుగు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047నాటికి భారత్ నెం.1 ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, ప్రపంచవ్యాప్తంగా వివిధరంగాల్లో భారతీయులు ముందుంటారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోస్యం చెప్పారు. భారతీయులను యూదు సమాజంతో పోలుస్తూ, ప్రపంచంలో అత్యంత సంపన్నులుగా, ప్రభావవంతమైన వ్యక్తులుగా ఉన్నారన్నారు. ఢిల్లీలో రిపబ్లిక్ ప్లీనరీ సమ్మిట్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి పలు అంశాలపై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రాంతాల్లో భారతీయులు సంపన్నులుగా ఉన్నారని, ఇది వారి ప్రతిభను ప్రతిబింబిస్తుందని సీఎం అన్నారు. అమెరికాలో భారతీయుల సగటు ఆదాయం మిగిలిన వర్గాలకంటే రెట్టింపని చెప్పారు.

అత్యధిక తలసరి ఆదాయం కలిగిన భారతీయుల్లో 33శాతం తెలుగు కమ్యూనిటీకి చెందినవారు ఉన్నారన్నారు. భారతదేశ వృద్ధికి ముఖ్యంగా మూడు రంగాలపై దృష్టి పెట్టినట్టు ముఖ్యమంత్రి వివరించారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ద్వారా ఐటీనుంచి ఏఐకి మారడం%% గ్రీన్ హైడ్రోజన్‌లో అభివృద్ధి సాధించడం%% మానవ వనరులని బలోపేతం చేయడంపై తాము దృష్టి పెట్టామన్నారు. ఈ రంగాలపై దృష్టి సారించడంవల్ల భారతీయులు ప్రపంచంలోనే అత్యుత్తమ శ్రామికశక్తిగా, ఆవిష్కర్తలుగా మారతారన్నారు. భారతదేశ జనాభాలో 65శాతం మంది 35 ఏళ్లలోపు ఉన్నందున, భారతదేశానికి జనాభా ప్రయోజనం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. చైనా, జపాన్ జనాభా తగ్గడం భారతదేశానికి కలిసొచ్చే అంశమని.. దానిని దేశాభివృద్ధికి తెలివిగా వినియోగించుకోవాలని చెప్పారు. ఇద్దరు పిల్లలకంటే తక్కువ ఉన్న అభ్యర్థులు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హులని చేసే విధానంపై కేంద్రం ఆలోచన చేయాలని సూచించారు.

గత కొన్నేళ్లుగా ఒడిదుడుకులను ఎదుర్కొన్న ఏపీ రాజధాని అమరావతిని పునరుజ్జీవింపజేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రపంచంలోనే ప్రత్యేకమైన సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్‌ను ఉపయోగించి 29,000మంది రైతుల దగ్గర నుంచి 35,000 ఎకరాల భూమిని రాజధాని కోసం సేకరించారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామని, దానిని మళ్లీ గాడిలోకి తీసుకువస్తామని చెప్పారు.

2024 ఎన్నికల్లో టీడీపీకి 93శాతం స్ట్రైక్‌రేట్, 57శాతం ఓట్ షేరును సాధించిందని ముఖ్యమంత్రి అన్నారు. తన నాయకత్వానికి ప్రజలు బలమైన మద్దతును ఇచ్చారన్నారు. తాను ఎలాంటి నేరం చేయకుండా అరెస్టు చేస్తే, ప్రజలంతా ఆ సమయంలో తనకు అండగా నిలిచారని గుర్తు చేశారు. గవర్నెన్స్ అంటే కేవలం హార్డ్‌వర్క్ మాత్రమే కాకుండా తెలివిగా ఉండాలని, 1,000 సేవలను మీ సేవ % వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామని అన్నారు.


# వాద్వానీ ఫౌండేషన్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కృత్రిమ మేధ ఆధారిత సర్వీస్ డెలివరీ ట్రాన్స్‌ఫర్మేషన్, పాలసీ మేకింగ్, కెపాసిటీ బిల్డింగ్, పరిపాలనలో ఎమర్జింగ్ టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో వేగం సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వాద్వానీ ఫౌండేషన్ నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), జనరేటివ్ ఏఐ, డ్రోన్లు, ఇతర అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలు వివిధ ప్రభుత్వ విధుల్లో సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఏపీ ప్రభుత్వం తరపున ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, వాద్వానీ ఫౌండేషన్ తరపున వాద్వానీ సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (డబ్ల్యుజీడీటీ) సీఈఓ ప్రకాశ్ కుమార్ ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పాలనా ఆవిష్కరణలకు ఒక బెంచ్ మార్క్‌గా మారనుంది. విధాన రూపకల్పన, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం కృత్రిమ మేధ, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల ద్వారా మెరుగైన పౌరసేవల పంపిణీకి తాజా ఒప్పందం మార్గం సుగమం చేస్తుంది.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఏఐ వినియోగం ద్వారా పౌరసేవలు, పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరిచే క్రమంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉందని తెలిపారు. ఏఐ ఆధారిత పాలసీ ఫ్రేమ్‌వర్క్‌ను నిర్మించడానికి, సర్వీస్ డెలివరీని మెరుగుపరచడానికి, అధునాతన డిజిటల్ నైపుణ్యాలతో కూడిన శ్రామిక శక్తిని నిర్మించడానికి వాద్వానీ ఫౌండేషన్ సహకరిస్తుందని లోకేష్ చెప్పారు. వాద్వానీ ఫౌండేషన్ డబ్ల్యుజీడీటీ సీఈఓ ప్రకాశ్ కుమార్ మాట్లాడుతూ%% పాలనా పరివర్తనలో ఒక మార్గదర్శక దశను ఏఐ వినియోగంతో రూపొందించడమే ఈ ఒప్పందం లక్ష్యం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల్లో నైపుణ్యాలు పెంపొందించి తద్వారా పౌరసేవలను మెరుగుపర్చేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

ఎంవోయూ ముఖ్యాంశాలు

ప్రభుత్వ పాలనా సామర్థ్యాన్ని మెరుగుపర్చడంలో ఇది కీలకమైన ముందడుగు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వ్యవస్థ పునర్నిర్మాణానికి ఈ నూతన విధానాలను అమలుచేస్తారు. పరిపాలనలో డిజిటల్ పరివర్తన కోసం ఏఐని ఉపయోగించుకోవడానికి అవసరమైన నైపుణ్యంతో ఏఐ బూట్ క్యాంప్ ప్రభుత్వ అధికారులను సన్నద్ధం చేస్తుంది. రాష్ట్రవ్యాప్త డిజిటల్ లెర్నింగ్ యాక్సెస్‌లో భాగంగా ఏఐ ఆధారిత ఆన్‌లైన్ కోర్సులు, అభ్యాస వనరులను ఈ నూతన విధానంలో ప్రభుత్వం వినియోగిస్తుంది. కృత్రిమ మేధ, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక విద్యను అన్ని స్థాయిల్లో ప్రభుత్వ ఉద్యోగులకు అందుబాటులో ఉంచుతుంది. ఆంధ్రప్రదేశ్ పాలనా చట్రంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను సమర్థవంతంగా స్వీకరించడం, ప్రభావాన్ని నిర్ధారించడానికి ఏపీ ప్రభుత్వం, వాద్వానీ ఫౌండేషన్ సంయుక్తంగా తమ నైపుణ్యం, వనరులను పెట్టుబడిగా పెడతాయి.




KOLLUR,
HYDERABAD
RADHEY
GROUP
BUILT ON TRUST
A PROMISING INVESTMENT
OPPORTUNITY IN HYDERABAD
from the house of Radhey Group!
HYDERABAD'S FIRST KID-VENTURE HOMES
RADHEY
skye
2, 3 & 3.5 BHK LUXURY APARTMENTS
With 1,50,000 Sq.Ft Stilt - Amenities
10 Acres | 7 Towers
1419 Units | 1325 to 2610 Sft
9513 08 08 08
RERA No: P01100006237
www.radheyconstructions.com/skye
THE MELODY OF LUXURY,
READY TO BE DELIVERED SOON.
114
RAAGA
4 & 5 BHK SIGNATURE VILLAS
With 50,000 Sft Luxurious Clubhouse
28 Acres | 292 Villas
220-800 Sq.Yds | 3756 to 6500 Sft
9100 52 52 52
RERA No: P01100006135
www.radheyconstructions.com/raaga
www.radheyconstructions.com

## డొనాల్డ్ ట్రంప్ దెబ్బకు దిగొచ్చిన జెలెన్స్కీ

అమెరికా సైనిక సహాయాన్ని తాత్కాలికంగా తక్షణమే నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ దిగొచ్చారు. ఇటీవల జరిగిన చర్చల్లో ట్రంప్‌తో గొడవ జరగడం నిజంగా విచారకరమని పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. విభేధాలు సరిచేసుకోవడానికి ఇదే సరైన సమయమని భావిస్తున్నామని తెలిపారు.

ఉక్రెయిన్-అమెరికా మధ్య భవిష్యత్తులో పరస్పర సహకారం, కమ్యూనికేషన్ నిర్మాణాత్మకంగా ఉండేలా జాగ్రత్త పడతానని జెలెన్స్కీ తెలిపారు. అమెరికా కోరుతున్న అరుదైన ఖనిజాలు అందించేందుకు సిద్ధమేనని ప్రకటించారు. దీనిపై ఒప్పందం కుదుర్చుకోవడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ట్రంప్ బలమైన నాయకత్వంతో ముందుకు వెళ్లి రష్యాతో యుద్ధానికి పలికేందుకు వీలైనంత వేగంగా పనిచేస్తామని ప్రకటించారు.



## ఓహియో గవర్నర్ పోటీలో వివేక్ రామస్వామి.. సిన్సినాటిలో ఎన్నికల ప్రచారం

అమెరికాలో భారత సంతతి రాజకీయ నాయకుడు వివేక్ రామస్వామి తన సొంత రాష్ట్రమైన ఓహియో గవర్నర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగానే తన ప్రచారాన్ని సిన్సినాటిలో ప్రారంభించి, తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. ఇక రామస్వామి ప్రచారానికి ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ రాజకీయ సలహాదారులు మార్గనిర్దేశం చేయనున్నారు. ఒహియో అటార్నీ జనరల్ దవే యోస్ట్ కూడా ఈ పదవికి పోటీ పడుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు తన అభ్యర్థిత్వాన్ని జనవరిలోనే ప్రకటించారు. అపలాచియాకు చెందిన నల్లజాతి పారిశ్రామికవేత్త హీథర్ హిల్, వైద్య విభాగం మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎమీ ఏక్టన్ (డెమోక్రాట్) గవర్నర్ పదవి బరిలో దిగుతున్నారు. కాగా, గతేడాది నవంబర్‌లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం వివేక్ రామస్వామి పోటీ పడిన విషయం తెలిసిందే.





## జూలై 4,5,6 తేదీల్లో నాట్స్ 8వ అమెరికా తెలుగు సంబరాలు

ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) ద్వైవార్షిక మహాసభల్లో భాగంగా 8వ అమెరికా తెలుగు సంబరాలను జులై 4,5,6 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు మహా సభల సమన్వయకర్త గుత్తికొండ శ్రీనివాస్, నాట్స్ బోర్డు ఛైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, అధ్యక్షుడు మదన్ పాములపాటి, కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు మందాడి శ్రీహరిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్లోరిడా రాష్ట్రం టాంపాలోని టంపా కన్వెన్షన్ సెంటరు వేదికగా జరగనున్న ఈ తెలుగు సంరంభంలో తెలుగు రాష్ట్రాలతో పాటు అమెరికా నలుమూలల నుండి పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటారని, తెలుగువారి సాంస్కృతిక వైభవానికి పట్టం కట్టేలా కార్యక్రమాల రూపకల్పన చేస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. సభల నిర్వహణ కమిటీలను ఎంపిక చేశామని, 3లక్షల చదరపు అడుగులకు పైగా విస్తీర్ణం కలిగిన టంపా కన్వెన్షన్ సెంటరులో ఈ సంబరాల నిర్వహణ ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయని నాట్స్ పేర్కొంది. రోజుకి 10వేలకు పైగా ప్రవాస అతిథులు ఈ వేడుకల్లో సందడి చేస్తారనే అంచనాల మధ్య నాట్స్ 8వ అమెరికా తెలుగు సంబరాల విజయవంతానికి సంస్థ ప్రతినిధులు విశేష కృషి చేస్తున్నారు.






## శంకర నేత్రాలయ మీట్ అండ్ గ్రీట్ విజయవంతం

అట్లాంటాలో శంకర నేత్రాలయ అమెరికా వారు మీట్ గ్రీట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కొత్త మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ను స్థాపించడానికి ప్రసాదరెడ్డి-శోభారెడ్డి కాటంరెడ్డి దంపతులు 500,000 డాలర్లు విరాళం ఇవ్వడంతో పాటు 11 గ్రామాలను దత్తత తీసుకునేందుకు ఆర్థిక చేయూతను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనకు ధన్యవాదాలు తెలిపి గౌరవించారు. శంకర నేత్రాలయ అమెరికా బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రసాదరెడ్డిని ఈ సందర్భంగా నియమించారు. ప్రతి ఎంఐఎస్‌యులో రెండు బస్సులు ఉంటాయి. ఈ బస్సులు మారుమూల గ్రామాలకు వెళ్లి క్షేత్రంలోనే శస్త్రచికిత్సలు చేస్తాయి. ఒక బస్సును సన్నాహక యూనిట్‌గా మరియు మరొక బస్సును ఆపరేటింగ్ థియేటర్‌గా ఉపయోగిస్తారు. స్థానిక ప్రవాస యువతీయువకుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శంకర నేత్రాలయ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు ఎమెరిటస్ ఎస్‌వి ఆచార్య, అధ్యక్షుడు బాలారెడ్డి ఇందుర్తి, కోశాధికారి మూర్తి రేకపల్లి, ట్రస్టీలు శ్రీని వంగిమళ్ల, మెహర్ చంద్ లంక, రాజ్ ఐల, శ్రీధర్ జూలపల్లి, నీలిమ గడ్డమణుగు, డాక్టర్ మాధురి నముదూరి, స్పోర్ట్స్ కమిటీ ఛైర్మన్ రమేష్ చాపరాల, ఎంఈఎస్‌యూ కమిటీ స్థాపన చైర్ డాక్టర్ కిషోర్‌రెడ్డి రసమల్లు, అట్లాంటా చాప్టర్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ తడ్డర్, పద్మజ కేలం, యూత్ కమిటీ సభ్యులు అంష్ గడ్డమణుగు, చరిత్ర జూలపల్లి, డా.యు.నరసింహారెడ్డి, ఫణి డొక్కా, రామ్ దుర్వాసుల, శ్రీనివాస్ దుర్గం, సందీప్ కౌతా, దుర్గా గోరా, శ్రీవల్లి శ్రీధర్, శిల్పా ఉప్పులూరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రపంచ శ్రేణి నగరంగా రూపు దిద్దుకుంటున్న FOURTH CITY 4.0




## FUTURE CITY - FOURTH CITY 4.0

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 50,000 ఎకరాల్లో **"ఫ్యూచర్ సిటీ"**ను అభివృద్ధి చేస్తున్నది. ఇది శ్రీశైలమ్ హైవే మరియు సాగర్ హైవే మధ్య ORR మరియు RRR మధ్య ఉన్న ప్రాంతంలో ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ యొక్క తొలి దశ 30,000 ఎకరాల్లో **"ఫోర్త్ సిటీ"**గా రూపుదిద్దుకుంటుంది. ఈ నగరంలో స్కిల్ యూనివర్సిటీ, డేటా సెంటర్లు, IT పార్కులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI సిటీ), వరల్డ్ ట్రేడ్ సెంటర్, గోల్ఫ్ క్లబ్స్, ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, మెగా సాటిలైట్ టౌన్షిప్ (1,200 ఎకరాలు), ఫర్నిచర్ పార్క్, ఎడ్యుకేషనల్ హబ్‌లు మరియు ఫార్మా లైఫ్ సైన్సెస్ హబ్‌ను నిర్మించనున్నారు. ఇవన్నీ కాలుష్యం లేని, నెట్-జీరో సిటీ మోడల్‌లో అభివృద్ధి చేయబడతాయి. రెండవ దశ 20,000 ఎకరాల్లో లాజిస్టిక్స్ పార్క్, హెల్త్ సిటీ, అమ్యూజ్‌మెంట్ పార్క్, టూరిజం డెవలప్‌మెంట్ హబ్, ఎలక్ట్రానిక్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్మార్ట్ సిటీ మరియు ఇండస్ట్రియల్ కారిడార్‌ను అభివృద్ధి చేయనున్నారు.


ఫ్యూచర్ సిటీకి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ఇప్పటికే విడుదల కాగా, నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రేడియల్ రోడ్లను డిజైన్ చేసి, ఉత్తమ కనెక్టివిటీని కల్పిస్తున్నారు. స్కిల్ యూనివర్సిటీకి భూమిపూజ కూడా పూర్తయ్యింది. మెగా ఇంజినీరింగ్ కంపెనీ 100 కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టింది. మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా నియమించారు. అనేక కంపెనీలతో భాగస్వామ్యాలు కూడా జరుగుతున్నాయి.

ORR నుండి ఫ్యూచర్ సిటీ మీదుగా RRR వరకు 330 అడుగుల వెడల్పులో గ్రీన్‌ఫీల్డ్ రోడ్ నిర్మాణం ప్రారంభమైంది. అలాగే, శంషాబాద్ నుండి ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు సేవకు అనుమతి ఇవ్వబడింది. ఫార్మా కంపెనీలతో లైఫ్ సైన్సెస్ హబ్‌లో ఒప్పందాలు (MOU) సంతకమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వమూ ఈ 50,000 ఎకరాల భూమిని, 7 మండలాల 56 గ్రామాలను కలిపి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అథారిటీ (FCDA)గా ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి రాజధాని CRDA వంటి విధంగా ఇక్కడ కూడా 2,10,000 ఎకరాలు FCDA కార్పొరేషన్‌గా ప్రకటించబడ్డాయి.




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ ను తన డ్రీమ్ ప్రాజెక్ట్ గా డెవలప్ చేయడానికి ప్రపంచ దేశాలలోని అన్ని కంపెనీలతో ఒప్పందాల కొరకు ప్రయత్నిస్తున్నారు.రాబోయే 10 సంవత్సరాలలో ఈ ప్రాజెక్ట్ 10 లక్షల ఉద్యోగాలను సృష్టించి, 25 లక్షల నివాసస్థలాలకు నిలయం కానుంది.ఈ అభివృద్ధి కోసం ప్రభుత్వం
రోడ్లు, నీటి వనరులు మరియు మౌలిక వసతుల నిర్మాణం మీద దృష్టి పెట్టాయి. భవిష్యత్తులో, హైదరాబాదు, సికింద్రాబాద్, సైబరాబాద్ లాంటి మరొక కొత్త నగరంగా ఈ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందనుంది. ఫ్యూచర్ సిటీ ప్రపంచ స్థాయి నగరంగా, లివింగ్, వర్కింగ్ మరియు ఇన్నోవేషన్ కేంద్రంగా మారిపోతుంది.

భవిష్యత్తులో ఈ భారీ ప్రాజెక్ట్, ఈ ప్రాంతాన్ని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేసి,ఇన్నోవేషన్‌కు , వ్యాపార , వాణిజ్య రంగంలో అభివృద్ధి చెంది ప్రజలకు
మెరుగైన జీవనశైలి, ఉద్యోగ , ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.




SAMOOHA
PROJECTS

SANDIL APARTMENTS, H.NO. 4-50/P-11/55&56,
02ND FLOOR, JAYABHERI ENCLAVE,
BEHIND RADISSION HOTEL, GACHIBOWLI, HYDERABAD-500084
**040 42613261 WHATS UP: 9989354333**
INFO@SAMOOHAPROJECTS.COM

**PLOTS | LANDS | INVESTMENTS |**

# హాంకాంగ్ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో వైభవంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

హాంకాంగ్ తెలుగు సమాఖ్య ఈ ఏడాది అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ దినోత్సవం భాషా వైవిధ్యం, బహుభాషావాదాల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించింది. జూమ్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో, హాంకాంగ్‌లోని వివిధ భాషా సమాజాల నుండి ప్రతినిధులు, అతిథులు పాల్గొన్నారు. వివిధ భాషలలో కవితలు, కథలు, ప్రదర్శనలు, పాటలు, జానపద నృత్యాలు పంచుకున్నా రు. ఈ వేడుకలో కాంటోనీస్, కుర్దిష్, బంగ్లా, మరాఠీ, రొమేనియన్, కన్నడ, సంస్కృతం, హిందీ, మలయాళం, పంజాబీ, గుజరాతీ, తమిళం, తెలుగు, బెంగాలీ, నేపాలీ తదితర భాషల సాహిత్య గొప్పదనాన్ని చూపించారు. ఈ వేడుక ప్రజలను అనుసంధానించడం లోను, సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకోవడం లోనూ భాషకున్న శక్తిని ప్రదర్శించిందని నిర్వాహకులు అన్నారు. అతిథులు తమ అనుభవాలను పంచుకుని, మాతృభాషల ప్రాముఖ్యత గురించి చర్చించారు. భాషకు ప్రాముఖ్యతనిచ్చే ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టి ఎంతో అద్భుతంగ నిర్వహించినందుకు తెలుగు సమాఖ్యని, జయ పీసపాటిని ప్రశంసించి అభినందించారు.

యునెస్కో వారి గ్లోకల్ పీస్ సెంటర్ కార్యకర్త శ్రీ తిరునాచ్ నాచియప్పన్ సహాయ సహకారాలను, ప్రోత్సాహాన్ని ప్రశంసించారు. ది హంగ్ కాంగ్ తెలుగు సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు జయ పీసపాటిని మాట్లాడుతూ హంగ్ కాంగ్‌లో మొదటి సారిగా తమ సంస్థ మాత్రమే 2021 నుంచి అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సంస్థలకి, పిల్లలకు వారి తల్లి తండ్రులకు, గౌరవ్ అతిథులకు, నిర్వహణలో సహకరించిన వారందరికీ తమ కృతజ్ఞతలు తెలిపారు.






# సింగపూర్‌లో ఘనంగా మహాశివరాత్రి

తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) వారు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మహా శివరాత్రి శివాలయాల సందర్శన యాత్రను మూడవసారి నిర్వహించారు. ఈ యాత్ర ఫిబ్రవరి 26వ తేదీ రాత్రి 9 గంటల నుండి ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 7 గంటల వరకు జరిగింది. ఈ భక్తి యాత్రలో భాగంగా సింగపూర్ లో ఉన్న 11-12 ప్రముఖ శివాలయాలను సందర్శించడం జరిగింది. ఈ యాత్ర నిర్వహించడానికి సింగపూర్ లోని జురాంగ్ ఈస్ట్ ,బుకిత్ పంజాంగ్, సెంగ్ కాంగ్- పుంగ్గోల్ మరియు టాంపనీస్-బెడోక్ ప్రాంతాల నుండి బస్సులను సమకూర్చి యాత్రను విజయవంతంగా నిర్వహించాచరు. ఈ దేవాలయాల సందర్శన యాత్రలో భాగంగా వివిధ బస్సుల ద్వారా సుమారు 210 మంది భక్తులు వివిధ దేవాలయాలను సందర్శించి ఆ పరమ శివుని దీవెనలు పొందారు. ఈ శివ రాత్రి సందర్భంగా సింగపూర్ లో ఉద్యోగులకు పనిరోజు అయినప్పటికీ ప్రముఖ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బస్సులు భక్తుల శివనామ స్మరణతో మారుమ్రోగాయి. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చక్కని ప్రణాళికతో సురక్షితంగా యాత్రను నిర్వహించిన సొసైటీ వారికి ఈ యాత్రలో పాల్గొన్న భక్తులు తమ సానుకూల అభిప్రాయాన్ని కృతజ్ఞతల రూపంలో వాట్సాప్ మాధ్యమంలో తెలియజేసి అభినందించారు. భక్తుల సానుకూల స్పందన కమిటీ సభ్యులను భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రోత్సహించింది. ఎలాంటి లాభాపేక్ష మరియు ఆడంబరాలు లేకుండా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ సేవ మరియు భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్న తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) వారిని ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా ప్రాంతీయ కార్యదర్శులు సంతోష్ వర్మ మాదారపు, భాస్కర్ నడికట్ల, శశిధర్ ఎర్రమ రెడ్డి, ఉపాధ్యక్షులు నల్ల భాస్కర్, దుర్గ ప్రసాద్ , సంతోష్ కుమార్ జూలూరి మరియు ప్రశాంత్ బసిక, ఉపాధ్యక్షురాలు సునీత రెడ్డి మిర్యాల మరియు ప్రధాన కార్యదర్శి బొందుగుల రాము మొదలగు వారు ఉన్నారు. వీరితో పాటు యాత్రలో సహాయపడిన పెరుకు శివ రామ్ ప్రసాద్, కిరణ్ కైలాసపు, లక్ష్మణ్ రాజు కల్వ మరియు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.


# సింగపూర్ లో కర్నాటక సంగీతంపై ప్రసంగాలు

శ్రీ సాంస్కృతిక కళాసారథి సంస్థ ఆధ్వర్యంలో సింగపూర్లో, గానకళానిధి కలైమామణి డాక్టర్ తాడేపల్లి లోకనాథశర్మ గారిచే, శాస్త్రీయ కర్నాటక సంగీతంపై శుక్రవారం సాయంత్రం మరియు ఆదివారం సాయంత్రం విశ్లేషణాత్మక ప్రసంగాలు ఏర్పాటు చేయబడ్డాయి. వయోవృద్ధులు అనుభవజ్ఞులు ప్రముఖ సంగీత విద్వాంసులు అయిన తాడేపల్లి లోకనాథశర్మ సోదాహరణంగా కర్ణాటక సంగీత ఆలాపనా విధానాలపై విశ్లేషణాత్మక ప్రసంగాన్ని సింగపూర్ తెలుగువారి కోసం ప్రత్యేకించి అందించారు.

“ఎప్పుడూ వివిధ శాస్త్రీయ, సినీ సంగీత కార్యక్రమాలను సింగపూర్ లో ఏర్పాటు చేస్తూనే ఉంటామని, కానీ తొలిసారి ఈ విధంగా వర్ధమాన గాయనీ గాయకులకు ఉపయోగపడే విధంగా శాస్త్రీయ సంగీత ఆలాపనా విధానాలపై మరింత అవగాహనను పెంచే విధంగా మెళకువలను నేర్పే విధంగా ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం గా ఉందని” శ్రీ సాంస్కృతిక కళాసారథి అధ్యక్షులు కవుటూరు రత్నకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏర్పాటు చేయడానికి సహకరించిన విద్య సంగీతం మరియు స్వరలయ సంస్థలకు కృతజ్ఞతలు తెలియచేసారు. శుక్రవారం జరిగిన కార్యక్రమానికి విద్య సంగీతం నుంచి విద్యాధరి కాపవరపు మరియు ఆదివారం జరిగిన కార్యక్రమానికి స్వరలయ సంస్థ నుంచి శేషు యడవల్లి, కార్యక్రమ నిర్వహణా బాధ్యతలు చేపట్టారు.



# డెట్రాయిట్‌లో 2025 తానా మహాసభలు




అమెరికాలో అతి పెద్ద తెలుగు సంఘంగా పేరు పొందిన ఉత్తర అమెరికా తెలుగుసంఘం (తానా) ప్రతి రెండేళ్ళకోమారు నిర్వహించే మహాసభలు ప్రపంచంలోని తెలుగు కమ్యూనిటీని ఆకర్షిస్తుంటుంది. ఎందుకంటే ఈ మహాసభలకు అమెరికా నలుమూలలా ఉన్న తెలుగువారితోపాటు అమెరికాలోని రాజకీయ ప్రముఖులు, ఇండియాలో ఉన్న రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాల ప్రముఖులు, సినీతారలు, ఇతరులు తరలివచ్చి కనువిందు చేస్తుంటారు. అలాగే తానా ఈ మహాసభల సమయంలో అందరినీ ఆకట్టుకునే నినాదంతో ముందుకు వస్తుంటుంది. ఈసారి కూడా తానా 24వ ద్వై వార్షిక మహాసభలను కనువిందుగా జరిపేందుకు సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా తొలి అడుగుగా మహాసభల లక్ష్యానికి అనుగుణమైన నినాదాన్ని రెడీ చేసింది. తరతరాల తెలుగుదనం – తరలివచ్చే యువతరం" అన్న నినాదంతో ముందడుగు వేసింది. తెలుగుదనానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యమిచ్చే తానా ఈసారి మహాసభలకు ఆ నినాదంతోనే ముందుకు రావడం విశేషం. ఈ మహాసభలు జూలై 3 నుంచి 5వ తేదీ వరకు డిట్రాయిట్ సబర్బ్ నోవైలో ఉన్న సబర్బన్ కలెక్షన్ షోప్లేస్ లో జరగనున్నది.

డిట్రాయిట్‌లోనూ, దాని చుట్టుప్రక్కల ఎంతోమంది తెలుగువాళ్ళు నివసిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లోని వారికి కూడా ఈ ప్రాంతం అనువైనది. దానిని దృష్టిలో పెట్టుకునే నిర్వాహకులు మహాసభలకు వేదికగా డిట్రాయిట్ సబర్బ్ నోవైలో ఉన్న సబర్బన్ కలెక్షన్ షోప్లేస్ ను ఎంపిక చేశారు. అనుకూలమైన ప్రాంతంలో మహాసభల వేదికను ఏర్పాటు చేసిన తరువాత కాన్ఫరెన్స్‌కు అవసరమైన ఇతర కార్యక్రమాలపై నిర్వాహకులు దృష్టిని కేంద్రీకరించారు.

కాన్ఫరెన్స్ నిర్వహణకోసం ఏర్పాటు చేసిన కోర్ కమిటీలో సమన్వయకర్త ఉదయ్ కుమార్ చాపలమడుగుతోపాటు కాన్ఫరెన్స్ చైర్మన్ నాదెళ్ల గంగాధర్, కో కో ఆర్డినేటర్ శ్రీనివాస్ కోనేరు, డైరెక్టర్ సునీల్ పాంట్ర, సెక్రటరీ కిరణ్ దుగ్గిరాల, ట్రెజరర్ జోగేశ్వరరావు పెద్దిబోయిన, తానా ఉత్తర ప్రాంత ప్రతినిధి నీలిమ మన్నె ఉన్నారు.

తానా మహాసభలకు 3నెలలు ముందుగానే ప్రచార కార్యక్రమాలను చేపట్టేందుకు తానా నాయకులు సిద్ధమయ్యారు. మార్చి నెల నుంచి ఈ ప్రచార కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా కమ్యూనిటీని కాన్ఫరెన్స్‌లో భాగస్వాములను చేసేందుకు వీలుగా వివిధ కార్యక్రమాలను వివిధ నగరాల్లో నిర్వహించనున్నారు. ఇందులో థీమ్ తానా పోటీలను వివిధ నగరాల్లో ఏర్పాటు చేయనున్నారు. ఆటల పోటీలు, స్థానిక ప్రముఖులతో సమావేశాలు వంటివి కూడా నిర్వహించనున్నారు. ప్రచార కార్యక్రమాలతోపాటు నిధుల సేకరణ కార్యక్రమాలకు కూడా రూపకల్పను చేస్తున్నారు. కాన్ఫరెన్స్‌కు అమెరికాలో ఉన్న వివిధ రంగాల ప్రముఖులను, కళాకారులను, సాహితీవేత్తలను, అమెరికా చట్టసభల ప్రతినిధులను ఆహ్వానించనున్నారు.

24వ తానా మహాసభల లక్ష్యానికి అనుగుణమైన నినాదాన్ని ఖరారు చేశారు. యువతరం మరియు నైపుణ్యం ప్రధాన అంశాలుగా 9 నినాదాలను మేధావులు సూచించారు. అందులో అభిప్రాయ సేకరణ ద్వారా, అత్యంత ఆదరణ పొందిన 'తరతరాల తెలుగుదనం, తరలివచ్చే యువతరం' అన్న నినాదాన్ని 24వ తానా మహాసభల నినాదంగా ఖరారు చేశారు.




## 24వ తానా మహాసభల సర్వ కమిటీ సమావేశం

24వ తానా సమావేశాలు జూలై 3,4,5 తేదీలలో నోవై (డిట్రాయిట్) సబర్బన్ షో ప్లేస్ లో జరుగుతాయన్న విషయం తెలిసిందే. దీని ఏర్పాట్లలో భాగంగా, మార్చి 8 (శనివారం) ఉదయం సర్వ కమిటీ సమావేశం జరిగిందని, ఇందులో 25 కమిటీలకు చెందిన షుమారు 90 మంది సభ్యులు పాల్గొన్నారని, ఇప్పటి వరకు జరిగిన ఏర్పాట్లను సమీక్షించి, రాబోయే నాలుగు నెలలలో చెయ్యవలసిన పనుల ప్రణాళికను సిద్ధం చేశామని, మహాసభల కన్వీనర్ చాపలమడుగు ఉదయ కుమార్ తెలియచేశారు.




వివరాల్లోకి వెళితే, ఏప్రిల్ నుంచి అన్ని తానా రీజియన్లలో ధీంతానా మరియు ఆటలపోటీలు నిర్వహించనున్నారు. పలు కమిటీలు తలపెట్టిన కార్యక్రమాలు సేకరించి, తగిన విధంగా వేదికలోని వసతులను సమీక్షించనున్నారు. ఇప్పటికే రెండు హొటల్స్ తో ఒప్పందం కుదుర్చుకున్న తానా, మరో రెండు హొటల్స్ ను పరిగణించనుంది. దాదాపు 3,000 మంది ఒకేసారి భోజనం చేసేందుకు అనువుగా భోజనశాలను ప్లాన్ చెయ్యనున్నారు. ఇప్పటికే డోనార్ కాటగిరీలను ఖరారుచేసిన రిజిస్ట్రేషన్ కమిటీ, అందుకు అనువుగా వెబ్ సైట్ తయారు చేసి, మార్చి 12వ తేదీన అందరికీ అందుబాటులోకి తేనున్నారు.

క్రితం అక్టోబర్ మాసంలో జరిగిన నిధుల సేకరణ కార్యక్రమంలో దాతలు 3 మిలియన్ డాలర్లకు హామీ ఇచ్చారని, వారిని ఆశ్రయించి కనీస నిధులు రాబట్టడం, అందరినీ ప్రోత్సహించి రిజిస్ట్రేషన్ చేయించటం, మహాసభలకు ఆహ్వానితులను నిర్ణయించటం అనే మూడు ప్రధాన విషయాలపై దృష్టి సారించి మార్చి నెలాఖరుకు పూర్తి చేయ్యాలని కమిటీలను ఈ సమావేశంలో కోరారు.

మాహాసభలకు ప్రముఖులను ఆహ్వానించటానికి ఇప్పటికే ఛైర్మన్ నాదెళ్ళ గంగాధర్ గారు ఇండియా చేరుకున్నారని, ఇతర తానా నాయకులు, మహాసభల కోర్ కమిటీ సభ్యులు ఇంకో రెండు వారాల్లో ఇండియా వెళ్ళనున్నారని తెలిపారు. మళ్ళీ ఏప్రిల్ నెలలో కలిసి పురోగతి సమీక్షిద్దామని, ఎటువంటి వదంతులు నమ్మకుండా మహాసభల ఏర్పాట్లపై దృష్టి సారించాలని, 24వ తానా మహాసభలు అనుకున్న విధంగా ఘనంగా జరుగుతాయని తెలిపి మహాసభల కన్వీనర్ చాపలమడుగు ఉదయ కుమార్ సమావేశాన్ని ముగించారు.





# తానా మిడ్-అట్లాంటిక్ మహిళా విభాగం ఆధ్వర్యంలో

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

తానా మిడ్-అట్లాంటిక్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మార్చ్ 8, 2025న ఫిలడెల్ఫియాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెన్సిల్వేనియా రాష్ట్రంలోని వెస్ట్ చెస్టర్ నగరంలో పియర్స్ మిడిల్ స్కూల్ లో నిర్వహించిన ఈ వేడుకలకు 1000 మందికి పైగా హాజరై సాంస్కృతిక కార్యక్రమాలు, స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు, డైనమిక్ ఫ్యాషన్ షో, స్టాల్స్, రుచికరమైన విందుతో ఆరు గంటల నాన్ స్టాప్ వినోదాన్ని ఆస్వాదించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గత ఐదున్నర దశాబ్దాల నుండి డెలావేర్ రాష్ట్రంలోని డోవర్ నగరంలో విశేషసేవలు అందిస్తున్న ప్రముఖ చిన్న పిల్లల వైద్యురాలు డాక్టర్ జానకి కాజా గారిని తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ జానకి కాజా అమెరికా వచ్చినప్పటి నుంచి అనుభవాలను వివరిస్తూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేసారు. మన జన్మభూమి భారతదేశం లాగానే కర్మభూమి అమెరికా చాలా గొప్ప దేశమని 1971 లో అమెరికా లో అడుగుపెట్టినప్పటి నుండి ఈరోజు వరకు ఆసుపత్రికి వెళ్లినా, 86 దేశాలు పర్యటించినా మన భారతీయ సంప్రదాయం మరచిపోకుండా తాను ఇప్పటికీ చీర మాత్రమే ధరిస్తానని, చీర మన సాంస్కృతిక గర్వానికి చిహ్నంగా ఉంటుందని పేర్కొంటూ మహిళల జీవితం సవాళ్లతో కూడినదని పట్టుదలతో, దృఢసంకల్పంతో అవకాశాలు అందిపుచ్చుకుని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు.

తానా మిడ్ అట్లాంటిక్ మహిళల బృందం ఈ కార్యక్రమం విజయవంతం కోసం అవిశ్రాంతంగా పనిచేసింది. మిడ్-అట్లాంటిక్ మహిళా కమిటీ చైర్ సరోజా పావులూరి నేతృత్వంలోని బృందం ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. వ్యాఖ్యాత లక్ష్మి మంద ఎనర్జిటిక్ హోస్టింగ్‌తో అలరించారు. రాజేశ్వరి కొడాలి, భవాని క్రొత్తపల్లి, సౌజన్య కోగంటి, రవీనా తుమ్మల, భవానీ మామిడి, మైత్రి రెడ్డి నూకల, నీలిమ వోలేటి, రమ్య మాలెంపాటి, బిందు లంక, దీప్తి కోకా తదితరుల కృషిని హాజరైన వారందరూ అభినందించారు.

తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి తన ప్రసంగంలో మహిళలకు అభినందనలు తెలిపారు. తానా ఫౌండేషన్ మరియు ఇతర సేవా సంస్థల ద్వారా అమెరికాలోనే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కూడా మిలియన్ల డాలర్లు వెచ్చించి ఎనలేని సేవలందిస్తున్న బాబు రావు కాజా, డాక్టర్ జానకి కాజా దంపతులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. డెలావేర్ మిడిల్ టౌన్ నమస్తే ఇండియా రెస్టారెంట్ సహా వాలంటీర్లు మరియు క్రాస్ రోడ్స్ రెస్టారెంట్, జో కేధార్, రాజన్ అబ్రహం ఇతర దాతలకు అభినందనలు తెలిపారు. 2025 జూలై 3 నుంచి 5 వరకు డెట్రాయిట్‌లో 24వ తానా మహాసభలు జరగబోతున్నాయని తెలిపారు.

అందమైన అలంకరణలకు ఫణి కంతేటి మరియు సంగీతాన్ని అందించినందుకు మూర్తి నూతనపాటి, రమణ రాకోతు, ఫోటోగ్రఫీ విశ్వనాథ్ కోగంటి లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తానా మిడ్ అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి వెంకట్ సింగు, సతీష్ తుమ్మల, సునీల్ కోగంటి, టీం స్క్వేర్ చైర్మన్ కిరణ్ కొత్తపల్లి, కృష్ణ నందమూరి, రంజిత్ మామిడి, గోపి వాగ్వాల, సురేష్ యలమంచి, చలం పావులూరి, ప్రసాద్ క్రొత్తపల్లి, కోటి యాగంటి, రవి ముత్తు, రాజు గుండాల, శ్రీనివాస్ అబ్బూరి, సుబ్బా ముప్పా, లీలాకృష్ణ దావులూరి, జాన్ ఆల్ఫ్రెడ్, హేమంత్ ఎర్నేని, సనత్ వేమూరి, హరీష్ అన్నాబత్తిన, రంజిత్ కోమటి, సంతోష్ రౌతు, ఉత్తమ్, హేమరాజ్, రాజా గందె, నాగ రమేష్, కృషిత నందమూరి, ప్రసాద్ కస్తూరి తదితరులు ఈ వేడుకలను విజయవంతం చేయడంలో కృషి చేశారు.















# మాట నూతన కార్యవర్గం ఎన్నిక



అమెరికాలోని ప్రముఖ తెలుగు సంఘం మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాటా) నూతన కార్యవర్గం కొలువుదీరింది. 2025– 26 సంవత్సరానికి గానూ మొత్తం 250 మంది సభ్యులతో నూతన బోర్డు ఏర్పడింది. డల్లాస్ లో నిర్వహించిన సమావేశంలో కొత్తగా ఎన్నికైన అధ్యకులు పలువురు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. మాట నూతన అధ్యక్షుడు రమణ కృష్ణ కిరణ్ ప్రమాణ స్వీకారం చేశారు. సమానత్వానికి ప్రతిబింబంగా భగవద్గీత, బైబిల్, ఖురాన్ బఐమంత్రాల పఠనం మధ్య రమణ కృష్ణకిరణ్ దుద్దాగి బాధ్యతలు స్వీకరించారు.

మాటా వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ గనగోని, సలహా మండలి సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించారు. మాటా అభివృద్ధి, లక్ష్యాల సాధన కోసం శ్రీనివాస్ గనగోని అనుభవం, మార్గదర్శకత్వం కొనసాగుతుందని ఈ సందర్భంగా నూతన బోర్డు తెలిపింది. తెలుగు సమాజ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన మాటా సంఘం నూతన నాయకత్వ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. తన పదవీకాలంలో మాటా అనూహ్యమైన అభివృద్ధి సాధించి, అనేక సమాజాలకు చేరుకుని అవిస్మరణీయమైన ప్రభావాన్ని చూపిందని ఆయన గుర్తుచేశారు. శ్రీనివాస్ గనగోని సలహా మండలి సభ్యులుగా బాధ్యతలు స్వీకరించి, మాటా భవిష్యత్తును మరింత ముందుకు నడిపేందుకు తన అనుభవాన్ని, మార్గదర్శకత్వాన్ని అందించనున్నట్టు తెలిపారు.

అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రమణ కృష్ణ కిరణ్ దుద్దాగి భవిష్యత్ కార్యాచరణ విధానాన్ని స్పష్టంగా ప్రకటించారు. ఈ పదవీకాలంలో కీలకమైన 5 లక్ష్యాలపై దృష్టి సారిస్తామని ఆయన వివరించారు.

**1. సేవ:** అమెరికాలోని అన్ని తెలుగు కుటుంబాలకు అండగా నిలిచేలా సేవా కార్యక్రమాలను విస్తరించడం.

**2. సంస్కృతి:** తెలుగు వారసత్వాన్ని కాపాడుతూ, సంస్కృతిని ప్రోత్సహించే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం.

**3. సమానత్వం:** కొత్త ఛాప్టర్లను ప్రారంభించి, సభ్యులకు సమాన అవకాశాలను కల్పించడం.

**4. యువశక్తి:** యువ నాయకత్వానికి సరైన వేదికలను అందించడం.

**5. మహిళా నాయకత్వం:** మాటాలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం.

ఈ కార్యక్రమంలో మాటా 2026 మహాసభ నిర్వహించబోతున్నట్టు ప్రకటించారు. ఇది తెలుగు సంస్కృతి, వ్యాపారం, యువజన నాయకత్వం, మహిళా సాధికారత కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలను ప్రోత్సహించే ప్రాముఖ్యత కలిగిన సమ్మేళనం కానుంది. అలాగే, ఇదే వేదికపై మాటా ముచ్చట అనే త్రైమాసిక వార్తా పత్రిక ప్రారంభించారు. ఇది సంస్థ విజయాలను, భవిష్యత్తు కార్యక్రమాలను సభ్యులకు తెలియజేస్తుంది.

**ఎగ్జిక్యూటివ్ కమిటీ :**

ప్రెసిడెంట్ : రమణ కృష్ణ కిరణ్ దుద్దగి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ : ప్రవీణ్ గూడురు, సెక్రటరీ: విజయ్ భాస్కర్ కలాల్, ట్రెజరర్: శ్రీధర్ గూడాల, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్: నగేష్ చిలకపాటి, నేషనల్ కో ఆర్డినేటర్: టోనీ జన్ను, జాయింట్ సెక్రటరీగా రాజ్ ఆనందేషి, ప్రోగ్రామ్స్ ఈవెంట్స్ డైరెక్టర్ : స్వాతి అట్లూరి, కమ్యూనిటీ సర్వీసెస్ డైరెక్టర్: కల్యాణి రెడ్డి బెల్లంకొండ, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ : మహేందర్ నరాల, అడిషనల్ సెక్రటరీ : శ్రీధర్ పెంట్యాల, స్పిరిట్యువల్ మెంబర్షిప్ డైరెక్టర్: శిరీషా గుండపనేని, హెల్త్, వెల్నెస్ డైరెక్టర్ : డాక్టర్ సరస్వతి లక్కసాని, పబ్లిసిటీ పీఆర్ మీడియా : ప్రశాంత్ శ్రీపేరంబుదురు, స్పోర్ట్స్ డైరెక్టర్ : సురేష్ ఖజాన, ఇండియా కో ఆర్డినేటర్ : డాక్టర్ విజయభాస్కర్ బొలగాం.

**బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ :**

మల్లిక్ బొల్లా, శ్రీనివాస్ తాటిపాములు, శ్రీనివాస్ గండె, ప్రసాద్ వావిలాల, విజయ్ గడ్డం, రామ్ మోహన్ చిన్నాల, బిందు గొంగటి, హరికృష్ణ నరుకుల్లపాటి, జ్యోతి బాబు అవులు ( జేబీ), బాబా సొంటియాన, రంగ సూరా రెడ్డి, మహేంద్ర గజేంద్ర.

**హానరీర్ అడ్వైజర్స్ :**

డాక్టర్ స్టాన్లీ రెడ్డి, దాము గేదెల, ప్రసాద్ కునిశెట్టి, పవన్ దర్శి, జైదీప్ రెడ్డి, శేఖర్ వెంపరాల, డాక్టర్ హరి ఎప్పనపల్లి, ప్రేమ రొద్దం, బాబురావు సామల, వెంకటేష్ ముత్యాల, నందు బలిజ, డాక్టర్ సునీల్ పారిఖ్, అనిల్ గ్రంధి, బాలాజీ జిల్లా, రఘు వీరమల్లు, గంగాధర్ వుప్పల తదితరులు బాధ్యతలు స్వీకరించారు.

ఈ వేడుకలో 250 మందికి పైగా సభ్యులు పాల్గొని కొత్త నాయకత్వ బృందానికి మద్దతు తెలిపారు. మాటా వ్యవస్థాపకులు, సలహా మండలి, గౌరవ సలహాదారులు, కార్యవర్గం, బోర్డు సభ్యులు, ప్రాంతీయ ప్రతినిధులు, మరియు ఇతర నాయకులు హాజరై, ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు.

---

# హెర్ హెల్త్ ఆంకాలజీ కాంగ్రెస్ 2025: ఫ్లోరిడా

## ఒక అరుదైన, అత్యున్నత స్థాయి మెడికల్ కాన్ఫరెన్స్




హెర్ హెల్త్ ఆంకాలజీ కాంగ్రెస్ 2025 నా విజన్ ని నిజం చేసింది. మహిళల కోసం క్యాన్సర్ సంరక్షణను ముందుకు తీసుకెళ్లడంలో వైద్య సమాజాన్ని శక్తివంతం చేయడానికి, విద్యనందించడానికి రూపొందించబడిన ఒక కార్యక్రమం ఇది. ఈమెడ్ ఈవెంట్స్, ఈమెడ్ ఎడ్ సీఈఓగా, శంకర నేత్రాలయ, USA CME చైర్పర్సన్ గా, ఒక మహిళగా, మహిళా ఆరోగ్య సంరక్షణలో మార్పు తీసుకురావడానికి నాకు ఇది ఒక సదవకాశం.

ఈ కాన్ఫరెన్స్ ఎనర్జీ చాలా స్పష్టంగా కనిపించింది. 70–80 మంది ఆంకాలజిస్టులు, ప్రైమరి కేర్ డాక్టర్లు హాజరైన ఈ కార్యక్రమం, ఇన్నోవేటివ్ ఎడ్యుకేషన్‌కి ఒక వేదికగా పనిచేసింది. ఈ సదస్సు ప్రముఖ కీనోట్ వక్త, డాక్టర్ బార్బరా మెకనీ, మాజీ AMA ఉపాధ్యక్షురాలు స్ఫూర్తిదాయకమైన ప్రసంగంతో వేదిక మొదలైంది. వీరు ఆంకాలజి పరిశోధన, పక్షవాతం, పేషంట్ కేర్ మొదలైన అంశాల ప్రాముఖ్యాన్ని వివరించారు.

గౌరవనీయ చైర్‌పర్సన్ డాక్టర్ సతీష్ కత్తుల, ఆంకాలజిస్ట్, హెమటాలజిస్ట్, AAPI అధ్యక్షుడు, మహిళలలో సాధారణ క్యాన్సర్‌లను పరిష్కరించడం, నిరంతర అవగాహన అవసరం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. కాంగ్రెస్‌లో 10 మంది అత్యున్నత నైపుణ్యం కలిగిన వక్తలు ఉన్నారని, ప్రతి ఒక్కరూ ఆంకాలజీలో పురోగతి, సమగ్ర రోగి సంరక్షణపై దృష్టిపెడుతున్నారని అన్నారు . హాజరైన వారు 10 గంటల CMA క్రెడిట్‌లను సంపాదించారు, ఈ కాంగ్రెస్‌ను కేవలం ఒక కార్యక్రమం కాకుండా, కంటిన్యూస్ లర్నింగ్ చేయాలనే మా లక్ష్యాన్ని బలోపేతం చేశారు. ఆయన AAPI, CAPI (టంపా నుండి స్థానిక అధ్యాయం) eMed Ed తో కలిసి చేస్తున్న సహకార ప్రయత్నాలను అభినందించారు.

# టాంటెక్స్ నెలనెల తెలుగు వెన్నెల... కోర్టు తీర్పుల్లో సాహిత్య మెరుపులు



ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) తెలుగు సాహిత్య వేదిక నెలనెల తెలుగు వెన్నెల 211వ సాహిత్య సదస్సు ఫిబ్రవరి 16న కోర్టు తీర్పుల్లో సాహిత్య మెరుపులు అంశంపై డాలస్‌లో ఘనంగా నిర్వహించారు. లెనిన్ వేముల ప్రార్థన గేయాలాపనతో సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రముఖ కవి కీ.శే. వడ్డేపల్లి కృష్ణ రాసిన రికార్డు చేసిన నెలనెల తెలుగు వెన్నెల గీతాన్ని కూడా వినిపించారు. దయాకర్ మాడ ముఖ్య అతిథిని సాహితీ ప్రియులకు పరిచయం చేశారు. విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ మంగారి రాజిందర్ జింబో మాట్లాడుతూ తన కథారచన వైశిష్ట్యాన్ని వివరించారు. ముఖ్యంగా ముద్రిత పుస్తకాలు నేను నా నల్లకోటు, మనసు పెట్టి, కోర్టు తీర్పుల్లో సాహిత్య మెరుపులు, మా వేములవాడ కథలు లో రాసిన కథలు జనజీవనంలోని విభిన్నపాత్రలతో రూపొందించడం జరిగిందన్నారు. సాహితీ ప్రియులను భాగస్వాములను చేస్తూ గత 81 మాసాలుగా నిరాటంకంగా నిర్వహిస్తున్న ధారావాహిక మన తెలుగు సిరి సంపదలు చాలా బాగా జరిగింది. తెలుగు భాషా పదసంపదను సృశించడం, అక్షర పద భ్రమకాలు ప్రశ్నలుగా సంధించి సమాధానాలను రాబట్టడంలో విజయవంతమైన డాక్టర్ నరసింహారెడ్డి ఊరిమిండి పలువురు ప్రశంసించడం జరిగింది. అనంతరం శాస్త్రీయ సంగీత నిష్ణాతులు, రాగ విశ్లేషకులు పి.చంద్రమౌళి రచించిన ఘంటసాల రాగశాల పుస్తకాన్ని మద్దుకూరి చంద్రహాస్ పరిచయం చేశారు. నేపథ్య గాయకుడుగానే కాకుండా సంగీత దర్శకులుగా కూడా అద్భుతమైన రాగాలను సృష్టించిన ఘంటసాల గురించి చంద్రమౌళి కొత్త కోణాల్లో సృశించి రచించడం జరిగిందని మద్దుకూరి చంద్రహాస్ అన్నారు. లెనిన్ వేముల శత పద్యాలు పురాణ కథలు అంశంపై ప్రసంగిస్తూ మహాకవి వేమన పద్యమైన ఉప్పుకప్పురంబులోని పురుషులందు పుణ్యపురుషులెవరయా అనే పోలికకు ఒక ఉదాహరణ వాలి సుగ్రీవుల వృత్తాంతాన్ని గురించి చెప్పారు. ఈ సందర్భంగా సుగ్రీవతారల ఆదర్శ అనురాగ బంధాన్ని గోరటి వెంకన్న గేయంలో నుంచి గానం చేశారు. తాను కుటుంబ సమస్యలను పరిష్కరించే న్యాయమూర్తిగా ఉన్నపుడు కొందరి జీవితాలలో వారికి ఎదురైన సంఘటనలు తన దృష్టికి రావడంతో ఆయా కేసులతో యదార్థ సంఘటనలు మూలంగా తీసుకొని రాసిన అనేక కథలు నిర్ణయం, ఆమె కోరిక, సంతృప్తి, చల్లగుండు సత్తెమ్మా, నేల టిక్కెట్టు, ఆఖరి చూపు, కాశమ్మ కథ, ఊరుంది. గాయం ఇకలేరు, రుక్కమ్మ హోటల్ మొదలైన అనేక కథల గురించి వివరించారు. తాను న్యాయమూర్తిగా పనిచేసిన సమయంలో చాలా తీర్పులు తెలుగులో ఇచ్చానని పేర్కొన్నారు.







# నాట్స్ ఉచిత వైద్య శిబిరం

అమెరికాలో తెలుగు వారి కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగుసంఘం నాట్స్ తాజాగా మిస్సోరీలోని సెయింట్ లూయిస్ మహాత్మ గాంధీ సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. నాట్స్ సలహా మండలి సభ్యులు డాక్టర్ సుధీర్ అట్లూరి ఈ వైద్య శిబిరంలో రోగులకు ఉచిత వైద్య సేవలు అందించారు. స్థానికంగా ఉండే తెలుగు వారు ఈ వైద్య శిబిరానికి వచ్చి ఉచిత వైద్య సేవలు పొందారు. డాక్టర్లను అడిగి తమ అనారోగ్యాలకు గల కారణాలను, నివారణ మార్గాలను తెలుసుకున్నారు. నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, నాట్స్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ మంచికలపూడి, నాట్స్ బోర్డ్ డైరెక్టర్ రమేశ్ బెల్లం, నాట్స్ మిస్సోరీ చాప్టర్ కోఆర్డినేటర్ సందీప్ కొల్లిపర, నాట్స్ మిస్సోరీ నాయకులు నాగ శ్రీనివాస్ శిష్ట మధుసూదన్ దద్దలతో పాటు పలువురు నాట్స్ వాలంటీర్లు ఈ ఉచిత వైద్య శిబిరం దిగ్విజయం చేయడంలో కృషి చేశారు. సెయింట్ లూయిస్‌లో తెలుగువారి కోసం వైద్య శిబిరాన్ని నిర్వహించిన మిస్సోరీ చాప్టర్ నాయకులను నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపాటి అభినందించారు.

# విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం : కంచరకుంట్ల వంశీరెడ్డి

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ ఫౌండర్ కంచరకుంట్ల వంశి రెడ్డి అన్నారు. హనుమ కొండలష్కర్ బజార్ లోని మార్కజి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు సైన్స్ ల్యాబ్ పరికరాలను అందజేశారు. అనంతరం వంశి రెడ్డి మాట్లాడుతూ మా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా సైన్స్ ల్యాబ్ ను అందజేసినట్లు చెప్పారు. అనంతరం వంశి రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సందీప్, మాట దత్తత గ్రామాల డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, క్వాటర్ డైరెక్టర్ జి.శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ పల్లం శీలమ్, ప్రధానోపాధ్యాయులు జీవీ రామారావు, విద్యాసాగర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు రమాదేవి, కిరణ్ వల్లపైడి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్యారడైజ్ సినిమాలో నాని లుక్ డిఫరెంట్

టాలీవుడ్‌లో ఎప్పుడూ కొత్త కథలతో ప్రేక్షకులను ఆకట్టుకునే నాని, ఈసారి తన కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్ కోసం సిద్ధమయ్యాడు. 'దసరా'తో మాస్ హీరోగా మరో స్థాయికి వెళ్లిన నేచురల్ స్టార్, 'ది ప్యారడైజ్' అనే విభిన్న కథాంశంతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు.

'ది ప్యారడైజ్' భారీ స్థాయిలో తెరకెక్కుతోంది. 'దసరా'తో మంచి విజయాన్ని అందుకున్న శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తుండటంతో, ఈసారి దర్శకుడి మేకింగ్ మరింత డిఫరెంట్‌గా ఉంటుందని అంచనాలు ఉన్నాయి. నిర్మాత సుధాకర్ చెరుకూరి ఎప్పుడూ క్వాలిటీ ప్రాజెక్ట్‌లను ప్రొడ్యూస్ చేసే బ్యానర్ అయిన %బూాఎ% సినిమాస్‌లో ఈ మూవీ రూపొందుతోంది. సంగీతం అనిరుధ్ అందిస్తుండటంతో, సినిమా మ్యూజిక్ పరంగా కూడా మరింత క్రేజీగా ఉండే అవకాశం ఉంది. ఈ సినిమాకు భారీ బడ్జెట్ ఖర్చు అవుతోందని, ఇప్పటివరకు నాని చేసిన ప్రాజెక్ట్స్‌లో ఇదే అత్యంత ఖరీదైనదని టాక్. ఫస్ట్ పార్ట్ 2026 మార్చి 26న విడుదల కాబోతోంది.ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఈ కథలో చెప్పాల్సిన అంశాలు చాలా ఎక్కువగా ఉండటంతో, ఒక సినిమాగా మించి మరో పార్ట్ కూడా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. టాలీవుడ్‌లో ఇటీవల భారీ బడ్జెట్ చిత్రాలు రెండు భాగాలుగా తెరకెక్కడం ట్రెండ్‌గా మారింది. ఆ ట్రెండ్‌లోనే 'ది ప్యారడైజ్' కూడా నిలవనుందని తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్‌లో నాని లుక్ చాలా ఇంటెన్స్‌గా ఉంది. రంగు రంగుల బ్యాక్‌డ్రాప్, నాని వేషధారణ, గడ్డం, మెడలో గొలుసులు, రెండింటికి విడదీయరాని కాకిలా ఉన్న గ్రాఫిక్స్.. ఇవన్నీ సినిమా టోన్‌ను మరింత ఆసక్తికరంగా మార్చేశాయి. అలాగే ట్రాన్స్ జెండర్ అనే షాకింగ్ గాసిప్స్ కూడా వైరల్ అవుతున్నాయి. మాస్ హీరోగా పూర్తిగా కొత్త అవతారం ఎత్తిన నాని, ఈ పాత్రలో రఫ్ లుక్‌తో ప్రేక్షకులను ఆశ్చర్యపరచబోతున్నాడు. ఈ లుక్ సినిమాకు సంబంధించిన సస్పెన్స్‌ను మరింత పెంచేలా ఉంది. పైగా ఇది మామూలు కమర్షియల్ సినిమాతో పోల్చదగినది కాదు, కంటెంట్‌కు ప్రాధాన్యత ఇచ్చిన సినిమా అని ఫస్ట్ గ్లింప్స్‌తోనే అర్థమైంది. ఈ కథకు ఒకే సినిమా సరిపోదని, ప్రేక్షకులు రెండు భాగాలుగా చూస్తేనే అసలైన అనుభూతి అందుకుంటారని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ ట్రెండుకు తగ్గట్లే నాని ఎలాంటి విజయాలను అందుకుంటాడో చూడాలి.







# హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీలు!

ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు తెలంగాణ వేదిక కానున్నది. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలను హైదరాబాద్లో నిర్వహించాలని నిర్వాహకులు నిర్ణయించారు. 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. దాదాపు నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతో పాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్లోనే నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్లో 120కిపైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఏ పర్పస్ అనే థీమ్తో ఈ మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనుండగా, దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలుకబోతున్నది.
మే 7 నుంచి ఈ అందాల పోటీలు జరగనున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే నిర్వహిస్తారు. గతంలో న్యూఢిల్లీ, ముంబయి నగరాల్లో ఈ అందాల పోటీలు జరిగాయి. 71వ ఎడిషన్ ముంబయిలో నిర్వహించిన విషయం తెలిసిందే. తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ ప్రకటించారు.






# టాలీవుడ్‌లోకి మరో బాలీవుడ్ బ్యూటీ ఎంట్రీ

బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుంది. తాజాగా ఆమె నటిస్తున్న ప్రాజెక్ట్ నుంచి మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు. సుధీర్‌బాబు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జటాధర. వెంకట్ కల్యాణ్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతున్నది. తెలుగు, హిందీ బైలింగ్వల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది.
మహిళా దినోత్సవం సందర్భంగా సోనాక్షి సిన్హా లుక్‌ను విడుదల చేశారు. యాక్షన్, ఆధ్యాత్మిక, అతీంద్రియ అంశాల కలబోతగా ఓ సరికొత్త ప్రపంచం నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నామని, విజువల్ ఎఫెక్ట్స్ అబ్బురపరుస్తాయని, ఈ నెల 10 నుంచి సోనాక్షి సిన్హా షూటింగ్‌లో జాయిన్ అవుతారని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్ పతాకంపై ఉమేష్ కెఆర్ బన్సాల్, ప్రేరణ అరోరా, అరుణ అగర్వాల్, శివిన్ నారంగ్ నిర్మిస్తున్నారు.

# ప్రభాస్ మరో సినిమా



రెబల్ స్టార్ ప్రభాస్ వరుసగా సినిమాల మీద సినిమాలను ఒప్పుకుంటూ ముందుకు సాగుతున్నాడు. ఇప్పటికే ఆయన చేతిలో రాజా సాబ్, హను రాఘవపూడి మూవీ, స్పిరిట్ వంటి చిత్రాలతో పాటు సాలార్, కల్కి సీక్వెల్స్ ఉన్నాయి. ఈ సినిమాలు పూర్తి చేయడానికి చాలా సమయం పడుతుందని అనుకుంటే, డార్లింగ్ ప్రభాస్ ఇప్పుడు మరో సినిమాని లైన్ లో పెట్టాడు. 'హనుమాన్' దర్శకుడు ప్రశాంత్ వర్మతో ప్రభాస్ ఓ సినిమా చేయ–ంబోతున్నాడు. ఈ చిత్రానికి 'బ్రహ్మ రక్షణ' అనే టైటిల్‌ని పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# 'దిల్‌రూబా' విభిన్న ప్రేమకథా చిత్రం

టాలీవుడ్‌లో తనదైన మాస్ అండ్ లవ్ స్టోరీ మిక్స్‌తో సినిమాలు చేస్తూ, యూత్‌లో మంచి ఫాలోయింగ్ తెచ్చుకున్న కిరణ్ అబ్బవరం, 'దిల్‌రూబా' అనే మరో విభిన్న ప్రేమకథా చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాను విశ్వ కరణ్ దర్శకత్వంలో రూపొందించారు. సరేగామ రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రానికి మ్యూజిక్ కూడా ప్రధాన బలంగా నిలిచేలా ఉంది. లవ్ స్టోరీస్‌ను డిఫరెంట్ యాంగిల్‌లో చూపించాలనే ఉద్దేశంతో రూపొందించిన ఈ సినిమా, ట్రైలర్ ద్వారా ఆసక్తిని పెంచేసింది. మైత్రీ మూవీస్ ఇప్పటికే ఎంతో మంది యంగ్ హీరోల సినిమాలను రిలీజ్ చేసి విజయం సాధించగా, ఇప్పుడు కిరణ్ అబ్బవరం 'దిల్‌రూబా'కి మద్దతుగా నిలవడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల 'క' మూవీతో మంచి విజయాన్ని అందుకున్న కిరణ్ అబ్బవరం, తన మార్క్ యాక్షన్, ఎమోషన్స్‌తో మరో బలమైన కథను ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. ట్రైలర్‌ను గమనిస్తే, ఇందులో లవ్, యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ సమపాళ్లలో మేళవించినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఫస్ట్ లుక్, పాటలు ఇప్పటికే మంచి క్రేజ్ తెచ్చుకోగా, నైజాం హక్కులు మైత్రీ మూవీస్ తీసుకోవడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమా మేజర్ హైలైట్ లవ్ అండ్ యాక్షన్ మిక్స్ కానుంది. ట్రైలర్‌లో 'సారీ రా సిద్ధు' అని హీరోయిన్ చెప్పిన డైలాగ్, దానికి హీరో ఇచ్చిన కౌంటర్ ఆసక్తికరంగా మారింది. కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో మొదలై, ఫ్యామిలీ ఎమోషనల్ యాంగిల్‌కు మారే కథలో, హీరో పాత్ర చాలా ఇంటెన్స్‌గా ఉండబోతుందని ట్రైలర్ చూస్తేనే అర్థమవుతోంది. ముఖ్యంగా, కిరణ్ అబ్బవరం గతంలో చేసిన సినిమాల కంటే ఇందులో అతని యాక్షన్ మోడ్ మరింత అగ్రెసివ్‌గా ఉండేలా కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.





# హరిహరవీరమల్లు ఎప్పుడు?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రిష్ కాంబినేషన్ లో భారీ రేంజ్ లో ప్రకటించిన సినిమా హరి హర వీరమల్లు. సూర్య మూవీస్ బ్యానర్ లో ఏ.ఎం రత్నం నిర్మిస్తున్న ఈ సినిమా మొదలై నాలుగేళ్లు పైన అవుతుంది. పవన్ కళ్యాణ్ డేట్స్ అడ్జెస్ట్ అవ్వక ఇంకా ఈ సినిమా రిలీజ్ కాలేదు. మధ్యలో క్రిష్ ఇక ఈ ప్రాజెక్ట్ లో కొనసాగడం తన వల్ల కాదని వదిలేసి వెళ్లాడు. అప్పటి నుంచి వీరమల్లు సినిమా జ్యోతి కృష్ణ చేతిలోకి వచ్చింది. ఎలాగు లేట్ అయ్యింది కదా అని సినిమాను రెండు భాగాలుగా రిలీజ్ చేస్తున్నారు మేకర్స్.

హరి హర వీరమల్లు పార్ట్ 1 మార్చి 28న రిలీజ్ ప్లాన్ చేశారు. దాదాపు ఏడాదిగా సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడం వాయిదా పడటం ఇదే రిపీట్ అవుతుంది. మార్చి 28 రిలీజ్ అనౌన్స్ చేసి ఈసారి రిలీజ్ పక్కా అని అన్నారు కానీ పరిస్థితి చూస్తుంటే ఈసారి కూడా సినిమా పోస్ట్ పోన్ గ్యారెంటీ అనిపించేలా ఉంది. సినిమా పూర్తి చేసి రిలీజ్ చేయాలంటే పవన్ కళ్యాణ్ కోపరేషన్ అవసరం ఆయన ఏపీ అసెంబ్లీ సమావేశాలతో బిజీ బిజీగా ఉన్నారు. పవన్ పోర్షన్ పూర్తైనా కూడా డబ్బింగ్ పనులకైనా టైం కేటాయించాల్సి ఉంది. మార్చి 28 రిలీజ్ డేట్ అంటే చూస్తే ఇంకా 20 రోజులు మాత్రమే ఉంది. ఇంతవరకు ప్రమోషన్స్ కూడా మొదలు పెట్టలేదు. ఆమధ్య రెండు పాటలను రిలీజ్ చేశారు కానీ మళ్లీ తర్వాత సైలెంట్ అయ్యారు. పవర్ స్టార్ ఫ్యాన్స్ కూడా వీరమల్లు మీద ఫోకస్ చేయడం మానేశారు. ఒక సినిమా ఇన్నాళ్లు సెట్స్ మీద ఉంటే ఫ్యాన్స్ కి కూడా ఆసక్తి ఉండదు. పవన్ కళ్యాణ్ ఎప్పుడు టైం ఇస్తే అప్పుడు సినిమా పూర్తి చేసి రిలీజ్ చేయాలనే ఆలోచనలో ఉన్నారు మేకర్స్. మరి మార్చి 28 వీరమల్లు మొదటి పార్ట్ రిలీజ్ అని ప్రకటించగా ఇప్పటివరకు ఎలాంటి హడావిడి లేదు. మరి వీరమల్లు ఎక్కడ ఏం చేస్తున్నాడు సినిమా వస్తుందా రాదా అన్న క్లారిటీ అయితే రావట్లేదు.

# ONLY 2 MINUTES FROM BALANAGAR METRO STATION

ASBL LANDMARK
The Great Upgrade

Stay ahead of the traffic with effortless connectivity across the city

**₹2.4 Cr**
ONWARDS

## Nearby Hospitals

- Landmark Hospital
- Aster Prime Hospital
- Rainbow Children's Hospital
- Yashoda Hospital
- KIMS Hospital
- and many more




**5+** Schools

**8+** IT Parks

**11+** Entertainment Zones

| | | | |
|---|---|---|---|
| **1** min from | **2** mins from | **20** mins from | **50** mins from |
| Lakeshore Mall | Balanagar Metro Station | Hitech City | Airport |

080 452 48944
asbl.in/landmark

TG RERA: P02200008770

# DIFFERENT ZONES FOR DIFFERENT NEEDS

52000 sq. ft. of indoor amenities
& even more outdoors

ASBL LANDMARK
The Great Upgrade



## Sports Zone

For the fitness enthusiast in you, we offer multiple fitness studios, including yoga, Zumba, calisthenics, and more.



## Tranquil Zone

Discover peace and serenity at our temple, which is accompanied by a cultural worksho space to celebrate traditional art forms.



## Kids Zone

Where they grow as they play with a Panchatantra-themed play area that's fully padded for extra safety & more features



## Practical Luxury Zone

Convenience at your doorstep, featuring a co-working space, a clinic with physiotherapy, a laundry room, and more.

Scan this QR to enjoy the great upgrade!

₹2.4 Cr
ONWARDS

080 452 48944
asbl.in/landmark

TG RERA: P02200008770

